## సోదర ప్రేమ నటిస్తూ అత్యాచారానికి పాల్పడిన నీచుడికి ఆమె విధించినశిక్ష?

# Xట్రా

### శ్రీనివాస్ కథ

శ్వేత.

యువకుల కలల్లోకి వచ్చి నిద్రలకి దూరం చేసే స్వప్నసుందరికి జీవం వచ్చిందా అనిపించేట్లు ఉంటుంది.

ఇంతకీ శ్వేతకి పెళ్లి అయింది. వయస్సు పాతిక వయినే. కానయితే ఆమెలో చల్లారని యవ్వనానికి గుర్తులా అన్నట్లుగా ఇప్పటికీ ఆమె బుగ్గలమీద ఒకటీ అరా మొటిమలు వస్తుంటాయి.

శ్వేతలో కల్లాకపటం అనేవి మచ్చుకయినా లేవు. తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్లు అనుకునే స్వభావము.

తొమ్మిదింటికి భర్తని, బాబుని లంచ్‌బాక్సులతో పంపేసిన తర్వాత ఎన్నో చక్కటి వ్యాపకాలుంటాయి ఆమెకి. పెళ్లి అయిన ఏడాదికే రుబ్బురోళ్లలా తయారయ్యే వాళ్లందరూ ఆమెని చూసి చాలా నేర్చుకోవాలి!

ఓ రోజు మధ్యాహ్నం పూట కూర్చుని బాబుకి స్వెట్టర్ అల్లుతుండగా "ఎక్స్‌క్యూజ్ మి!... నేను మీ ప్రక్కనుండే పోర్షన్‌లోకి క్రొత్తగా వచ్చాను. మా ఫ్రిడ్జ్ పనిచెయ్యటం లేదు. ఐస్ క్యూబ్స్ ఉంటే ఇస్తారా" అంటూ వచ్చి ఆమెని పరిచయం చేసుకున్నాడు విశ్వనాథ్.

విశ్వనాథ్‌కి ముప్పయి ఏళ్లుంటాయి. పెళ్లి కాకో, అవసరం తీరుతూండటం చేతో పెళ్లి కాకుండా ఉండిపోయిన బాచిలర్. ఏదో బ్యాంక్‌లో చేస్తాడు.

శ్వేత మామూలుగా క్యూబ్స్ ఇచ్చింది. తన గురించిన కొన్ని వివరాలు చెప్పి, ఆమె గురించిన కొన్ని వివరాలు అడిగి తెల్సుకుని వెళ్లిపోయాడు.



ఆ మర్నాడు సాయంకాలం వచ్చి ఆమె భర్తతో కలిసి కాఫీ తాగి వెళ్లాడు.

ఆ తర్వాత ఆదివారం లంచ్ టైమ్‌కి వచ్చి శ్వేత ఆఫర్ చేస్తే లంచ్ చేసి మరీ కదిలాడు విశ్వనాథ్. అతను కావాలనే తరచుగా తమింటికి వస్తున్నాడనే అనుమానమే శ్వేతకి కలగలేదు.

మరో పదిహేను రోజులు పోయాక—

"మిమ్మల్ని చూస్తుంటే చచ్చిపోయిన మా కజిన్ సిస్టర్ గుర్తొస్తోందండీ!" అన్నాడు డ్రమాటిక్, సినిమాటిక్‌గా!

చాలా చాలా చీప్ ట్రిక్ అది. ఓ తండ్రికి పుట్టినవాడు, వంట్లో చీమూ, నెత్తురు ఉన్నవాడెవడూ అంతటి అసహ్యమైన ఆలోచన చెయ్యలేడు. సిస్టర్ అంటూ చనువు తీసుకోవచ్చన్నది విశ్వనాథ్ దుర్బుద్ధి.

ముందే చెప్పుకున్నట్లు శ్వేత మనస్సులో కరెప్ట్ ఆలోచనలు లేవు.

అతను నిజమే చెపుతున్నాడనుకుంది.

తను కూడా ప్రేమగా 'బ్రదర్' అంటూ అతన్ని పిలవసాగింది.

ఆ అలుసు చూసి విశ్వనాథ్ మరింత రెచ్చాడు.

ఆశువుగా తనకీ, చనిపోయిన తన సిస్టర్‌కి ఉన్న 'అనుబంధం' గురించి చిలవల పలవలుగా, కథలు కథలుగా చెప్పాడు. శ్వేత అవన్నీ నమ్మేసింది. మహానుభావుడు' చలం గారన్నట్లు 'అబద్ధీకులయితేగానీ అబద్ధాల్ని గుర్తించలేరు!'

ఓ టైమన్నది లేకుండా వచ్చి ఆమెని బోరు కొట్టించసాగాడు. అపుడపుడు శ్వేతకి కొద్దిగా విసుగేసేది అతని ప్రవర్తనతో. అది గమనించిన వెంటనే వెళ్లి వాపోయేవాడు. అదీకాక మాట్లాడటంలో అతనికి మంచి నేర్పుంది. చక్కని టైమింగ్‌తో, మంచి సెన్సాఫ్ హ్యూమర్‌తో, చురుకైన ట్విస్ట్‌తో కబుర్లాడతాడు. శ్వేత అతని మాటల్లో పడి టైమే మరిచిపోయి ఆనందించేది.

విశ్వనాథ్ పొందే ఆనందం మరో విధంగా ఉంది.

ఇంట్లో చాలా మంది ఆడవాళ్లలాగ బ్రా వేసుకునే అలవాటు లేదు శ్వేతకి. పయిట చాటున పొందికగా, పొగరుగా, పొంగుతున్నట్లుండే వక్షో సంపదని, మడత అన్నది ఎరగకుండా పసుపు పచ్చగా మెరిసే పల్చటి నడుముని, అపుడపుడు కనపడీ కనపడకుండా ముచ్చటైన బొడ్డుని, మంచి షేపులో ఉండే పిరుదుల కదలికల్ని... చూస్తూ... చూస్తూ.. ఆనందపడుతున్నాడు విశ్వనాథ్.

అలా రెండు నెలలు గడిచాయి.

విశ్వనాథ్ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశం రానే వచ్చింది.

శ్వేత భర్త వారం రోజులపాటు కాన్ఫరెన్స్‌కి న్యూఢిల్లీ వెళ్లాడు.

ఇలాంటి సమయాల కోసం విశ్వనాథ్ లాంటివాళ్ల దగ్గర కొన్ని రెడీమేడ్ ప్లాన్లు ఉంటాయి. ఆడవాళ్లల్లో జాలి పాలు, సానుభూతి శాతం ఎక్కువని అతనికి అనుభవపూర్వకంగా తెలుసు. అంతే. ఓ దగుల్బాజీ ప్లాను అమలులో పెట్టేశాడు. ఓ ఉల్లిపాయని చంకలో పెట్టుకుని మండుటెండలో ముసుగుతన్ని పడుకున్నాడు. సాయంకాలానికి వళ్లు ముట్టుకుంటే కాలిపోయేలా తయారయింది.

చాలా రోజులపట్టీ రోజూవచ్చి కబుర్లు చెప్పే విశ్వనాథ్ ఆ రోజు రాకపోయేసరికి ఆశ్చర్యపోయి తనే అతని పోర్షన్‌లోకి వెళ్లింది శ్వేత. చూసేసరికి ఏముంది, వళ్లు పేలిపోతోంది. నటనలో మరింత జీవించేశాడు. మగతగా మూలిగేశాడు. చిన్నగా దగ్గేశాడు. ముక్కు చీదేశాడు. డాక్టరొద్దని విరక్తిగా

మాట్లేడేశాడు.

పాపం, శ్వేత అదంతా నిజమని నమ్మేసింది.

బలవంతంగా అతని చేత మొహం కడిగించింది. పాలు తాగించింది. మెడికల్ షాప్ కెళ్లి కాప్స్యూల్స్, బ్రెడ్ తెచ్చింది. ఫ్రూట్స్ తినిపించింది.

విశ్వనాథ్ కి ఏనుగెక్కినంత సంబరంగా ఉంది.

స్పర్శ ఆనందం అది.

చూస్తూ ఆనంద పడటం కన్నా మరింత కిక్ ఇచ్చే ఆనందం అది. పొరపాటున తగిలినట్లు శ్వేతని తాకి తాకి ఆనందించసాగాడు. అతను పళ్లరసం తాగలేక పోతుంటే శ్వేత ఆప్యాయంగా అతనిని తన వళ్లోకి తీసుకుని ప్రేమగా త్రాగించింది. ఆమెలో అతనిపట్ల నిజమైన సోదరప్రేమ, అభిమానం ఉంది. దానిని అలుసుగా తీసుకున్నాడు. ఆ సమయంలో తాకరాని చోట్లని యధేచ్ఛగా తాకాడు. శ్వేత దానినసలు గమనించనేలేదు.

రెండు రోజులకి జ్వరం తగ్గిందన్నాడు.

కానీ అప్పటికే అతని పరిస్థితి కల్లు తాగిన కోతికి ముల్లు గుచ్చుకున్న చందాన తయారయింది. శ్వేత అపురూపమయిన అత్యద్భుత సౌందర్యం అతనిలో మొదట్లోనే కోరిక పుట్టిస్తే, చూపులానందం స్టేజిలో అది జ్వలించే మోహమై, ఇపుడు స్పర్శ సుఖంతో కామోద్ధృతము విజృంభించి... పిచ్చి పట్టినట్లుగా ఉంది. ఆమెని అనుభవించకుండా జీవించడం వేస్టన్న కంక్లూజన్ కి వచ్చేశాడు. కానీ, శ్వేత ప్రవర్తనే అతనికి కొద్దిగా అనుమానంగా ఉంది. ఆమెకి ఆ ధ్యాస ఉన్నట్లే ఉండదు. కానీ చనువుగా చొరవ తీసుకుంటున్నా కూడా వారించకపోవడం ఓ విధమైన ఉత్సాహాన్ని ఇస్తోంది.

ఏమయితే అది అయిందని తెగించి —

తనకి పథ్యం పెట్టడానికి వచ్చిన శ్వేతని చూసి— ఆపుకోలేక— అకస్మాత్తుగా ఆమె మీద పడ్డాడు.

## గడ్డి జాతి వెదురు



"వెదురు ఆసియా దేశపు ఉష్ణ ప్రదేశాలలో నిటారుగా పెరిగే గడ్డి జాతికి చెందినది. ఇందులో 500 రకాలున్నాయి. ఇది రమారమి 36 మీటర్లు ఎత్తుగాను 0.3 మీటర్ల లావుగానూ పెరుగుతుంది. కర్నూలు జిల్లా నల్లమలై అడవులలో ఇవి విస్తారంగా పెరుగుతాయి. 1735–38 నాటికి వెదురు వాడకం అన్ని చోట్లా బాగా పెరిగింది. ఈ వెదురు గింజలు కొన్ని గోధుమలును పోలి ఉంటాయి.

— శ్రీ శారద

పాలు తాగి తల్లి రొమ్ముగ్నే గుద్దే ఇలాంటి కుక్కల కొడుకులు ఈ పుణ్యభూమిలో కోకొల్లలుగా పుచ్చిపోయారని, పాపం, శ్వేతకి తెలియదు!

పాలు పోసిన పామే కాటు వేస్తుంటే మొదట్లో కలిగేది బాధ. ఆ తర్వాత ఆశ్చర్యం. ఆ తర్వాత కోపం. ఆ భావాలన్నీ ఆమెని ఒక్కసారిగా ముప్పిరిగొన్నాయి. కొద్ది క్షణాల పాటు మెదడు మొద్దుబారిపోయి, ఆలోచనా జ్ఞానం లేక షాక్ తగిలిన దానిలా అలా ఉండిపోయింది!

ఆ కొద్ది క్షణాలలోనే విశ్వనాథ్ విజృంభించాడు. ఆబగా, ఆత్రంగా ఆమె పెదాలని ఎంగిలి చేశాడు. చేతుల్తో బ్లవుజ్ పైనుంచే రొమ్ముల్ని వత్తాడు. చేతుల్తో వళ్లంతా తమకంగా తడిమేస్తున్నాడు. ఇన్ని చేస్తున్నా శ్వేతలో ప్రతిఘటన ఏ మాత్రం లేకపోవడం చూసి మరింత ఊపు, ఉషారు తెచ్చుకున్నాడు.

కొద్ది క్షణాలకే శ్వేత ఈ లోకంలోకి వచ్చింది.

అప్పటికే ఆమె చీరని పైకి జరుపుతూ తొడల్ని పిసుకుతున్నాడు.

శ్వేత తొందరపడలేదు. ఆ పశువులోని మృగత్వం ఉచ్చస్థాయికి చేరుకుని ఉందని, అపుడు తను ప్రతిఘటించినా లాభం ఉండదని గ్రహించింది. ప్రతిఘటనలో మరింత పెచ్చేగిపోతాడు. శారీరకంగా తన కన్నా బలశాలి. అనవసరంగా కుస్తీ స్థాయికి తీసుకెళ్లడం తెలివైన పనికాదు.

మరి ఏం చెయ్యాలి!

ఆమెలో ఆలోచనలు... ఫ్లాష్‌లా, మెరుపులా చురుక్కుమనే చిన్న మొలకలాంటి ప్లాన్...

వంటి మీద పేడ పురుగుల్లా కదులుతున్న అతని చేతుల చేష్టల అసహ్యాన్ని లోపల్లోపల అదిమిపట్టి చిన్నగా నవ్వింది.

ఆమె నవ్వడం చూసేసరికి విశ్వనాథ్ ఎక్కడికో వెళ్లిపోయాడు.

గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందనుకున్నాడు. చీరని పూర్తిగా ఊడదీసాడు.

"ఏమిటీ ఆత్రం! ఓ పద్ధతీ, పాడూ లేకుండా...."

అంటూ మళ్లీ నవ్వింది శ్వేత. విశ్వనాథ్ వివశుడైపోయాడు. కవ్వించేలా... రెచ్చగొట్టేలా నవ్వుతూ శ్వేత తనచేతిని అతని ఫాంటుమీద వేసి జిప్‌ని లాగింది.

విశ్వనాథ్ నరాలు జివ్వుమన్నాయి. అనుభవజ్ఞురాలైన స్త్రీ తనంతట తానుగా చొరవచేస్తే స్వర్గం అంచుల్ని చూసి రావచ్చని అతనికి అనుభవపూర్వకంగా తెలుసు. మైమరచి పోయాడు.

శ్వేత నవ్వుతోంది. కళ్లతో, పెదాలతో నవ్వుతూ... తనలోని బలాన్ని అంతటినీ చేతిలోకి— ఇంకా స్పష్టంగా చెప్పాలంటే చేతి వేళ్లలోకి తెచ్చుకుంటూ... మనస్సంతా తన ప్లాన్ మీదే కేంద్రీకరించి...

విశ్వనాథ్ స్వర్గానికి కొన్ని మెట్ల దూరంలో ఉన్నాడు. ఆమె చేతుల్లో... తన... చక్కగా పట్టుకుని.. దారి చూపుతుందనుకుని మత్తులో కళ్లు మూసుకున్నాడు!

మరుక్షణమే— అతని గుండెల్లో బయల్దేరిన ఆర్తనాదం లోపల్లోపలే పీక తెగ్గోసుకుని — ప్రాణ నరం అందులో ఉంటే దాన్ని

పట్టి బలంగా లాగినట్లు— పిచ్చి బాధతో విరుచుకుపడి మంచం మీద లుంగచుట్టుకు పోతున్నాడు.

అతని బాధ, ఆక్రోశం, నొప్పి అన్నీ అతని మొహంలో ప్రతిబింబిస్తూంటే శ్వేత కూల్‌గా, కామ్‌గా నవ్వింది.

నవ్వుతూ అంది.

“సిస్టర్ అంటూ ఇలాంటి ఎక్స్ట్రా వేషాలేసిన నీకు ఇదే తగిన శిక్ష. చాలా! ఇంకోసారి పట్టుకుని తిప్పానంటే చస్తావురా, బాస్టర్డ్! బీ కేర్‌ఫుల్!”

విసవిసా నడుచుకుంటూ వెళ్తున్న శ్వేత వంక అంత బాధలోనూ ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయాడు ఆ సగటుగాడు. *



డిజైన్: బి.బస్వరాజు(బోధన్)